తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
08 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# రాజన్న ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**వేములవాడ, అక్టోబర్,7(జనంసాక్షి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు.ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న



పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజూ వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజూ ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు. వచ్చే మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

**భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన**

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం ,నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతో పాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్, ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్, ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్, ఆలయ ఈ ఈ రాజేష్ , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# కమీషనరేట్‌లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

❍ విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి..
❍ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ అధికారులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని సీపీ అన్నారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలను మనకు బోధించిన అమృత గ్రంథం, ఆయన బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మానవత్వం, సత్యం, ధర్మం విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీ అన్నారు.



# పాఠశాలలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

**నిజాంసాగర్ అక్టోబర్ 7 (జనంసాక్షి)**

నిజాంసాగర్ మండలంలోని మల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యుత్తు హై టెన్షన్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. వైర్లు చుట్టూ చెట్లు , కొమ్మలు పెరగడంతో ప్రమాదకరంగా మారి ఏ సమయంలో ప్రమాదం జరుగుతుందోనని విద్యా ర్థులు ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఈదురు గాలులు వర్షాలు కురుస్తుండడం చేత చెట్ల కొమ్మల రాపిడికి నిప్పురవ్వలు ఎగిసిపడు తున్నాయి. విద్యార్థులు భయాందోళనకు గురవు తున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారి వై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పలుమార్లు విద్యుత్ శాఖ వారికి పాఠశాల ఆవరణలో నుండి విద్యుత్ స్తంభాలు తొలగించాలని విన్నవించినప్పటికీ స్పందించడంలేదని అన్నారు. వెంటనే స్పందించి పాఠశాల ఆవరణలో నుండి విద్యుత్ స్తంభాలు తొలగించి విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## 108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవం చేసిన

# అంబులెన్స్ సిబ్బంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలంలోని రెడ్డిపేట స్కూల్ తండా కి చెందిన, రత్తుల సంతోషి కి, పురిటి నొప్పులు ఎక్కువ రావడం తో 108 అంబులెన్సు కి సమాచారం ఇచ్చారు, సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది సంతోషి ని కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని వస్తుండగా. మార్గమధ్యలో ఆమెకు పురిటి నొప్పులు అధికం అవడంతో అంబులెన్స్ లో సంతోషి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. నార్మల్ ప్రసవం చేసిన 108 సిబ్బంది ఈఎంటి. రాములు, పైలెట్. రాజేందర్ లను ఆమె కుటుంబ సభ్యులు అభినందించారు.



# వీణవంక లో వీధి కుక్కల దాడిలో బాలునికి తీవ్ర గాయాలు

## మొద్దు నిద్రలో సంబంధిత ప్రభుత్వ అధికారులుం

వీణవంక అక్టోబర్ 7 (జనంసాక్షి) వీణవంక మండలంలోని 26 గ్రామాలలో వీధి కుక్కల సైర విహారం చేస్తూ గ్రామాలలో పెద్ద చిన్న తేడా లేకుండా వెంబడించి వీధి కుక్కలు, ఇండ్లలో కొంతమంది సాదుకుంటున్న కుక్కలు దాడులు చేయడం జరుగుతుంది. మంగళవారం వీణవంక మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో వీధి కుక్కలు అమృత యశ్వంత్ అనే బాలుడిని వెంబడించి తీవ్రంగా బాలుడిపై దాడి చేయడంతో ఒళ్లంతా తీవ్ర గాయాలు కాగా ఇట్టి విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వీణవంక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించి,మెరుగైన వైద్యం కోసం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. బాధితుని తండ్రి అమృత ప్రభాకర్ మాట్లాడుతూ.. వీణవంక గ్రామంలో వీధి కుక్కలు ఇష్టరాజ్యాంగ పెరిగిపోయాయంటూ ద్విచక్రంపై వెళ్తున్న వారికి వెంబడించి కరుస్తున్నాయని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులపై కుక్కలు వెంబడించి దాడి చేస్తున్నాయని వారన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే కుక్కల భయంతో విద్యార్థులు పాఠశాలాలు మానేసి ఇంటి వద్దనే విద్యార్థులు ఉంటున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.అధికారులు పట్టించు కోకపోవడం వల్లే కుక్కలు గ్రామాలలో మనుషులపై దాడులు చేస్తున్నాయని మండలంలోని పలుసార్లు పలు గ్రామాలలోగ్రామ ప్రజలపై వీధి కుక్కలు దాడులు చేసిన కనీస అధికారుల స్పందన కరువైందని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రలో నుండి మేల్కోవాలని మండలంలోని అన్ని గ్రామాలలో కుక్కల నియంత్రణ చేపట్టి,ప్రజలపై కుక్కల దాడులను నుండి మండల ప్రజలకు కాపాడాలని అధికారులను మండల ప్రజలు వేడుకుంటున్నారు.



# ఘనంగా వాల్మీకి జయంతి



**ముత్తారం అక్టోబర్ 07(జనంసాక్షి)**ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అల్లాడి యాదగిరి రావు ముఖ్య అతిథులుగా పాల్గొని వాల్మీకి సంఘనాయకులతో కలసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గ్రామ ప్రజలకు వాల్మీకి సామాజిక వర్గానికి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సమానత్వం,సామరస్యంతో పాతుకుపోయిన శ్రీ వాల్మీకి మహర్షి విలువైన ఆలోచనలు భారతీయ సమాజాన్ని పెంపొందించడంలో కొనసాగుతున్నాయని అన్నారు.మానవతా సందేశం ద్వారా వాల్మీకి మన నాగరికత, సంస్కృతికి అమూల్యమైన వారసత్వ సంపదగా నిలిచిపోతారని చెప్పారు. రామాయణాన్ని రచించి శ్రీరాముడి జీవితాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా ఉండేలా చేసిన మహాకవి వాల్మీకి మహర్షి అని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్, ముస్కుల సారయ్య,మీన్గు మల్లయ్య, రమేష్, కొంగర్ల లచ్చయ్య, గుజ్జుల చంద్రయ్య, ముస్కె స్వామి,లక్ష్మణ్, రవి,శంకర్,సురేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులుగా తాటిపెల్లి శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా రెండవ సారీ మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి శ్రీనివాస్, పేరపల్లి గ్రామానికి చెందిన ప్రధాన కార్యదర్శిగా తడుపునూరి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రం ఆవరణలోని కల్యాణ మండపంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం కమాన్పూర్ మండల నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ నిర్వహిం చడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణ కార్యక్రమానికి జిల్లా మాజీ అధ్యక్షులు కోలేటి రమేష్, జనరల్ సెక్రటరీ ఎల్లంకి లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో కమాన్ పూర్ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయాలి

## బాకీ కార్డుల పంపిణీలో బిఆర్ఎస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు కమాన్ పూర్ మండలం గుండారం, కమాన్ పూర్, జూలపల్లి, పెంచికల్ పేట్, సిద్దిపల్లె గ్రామాల్లో మంగళవారం " కాంగ్రెస్ బాకీ కార్డులు " కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గడపగడపకు పంపిణి చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అమలు చెయ్యలేదో కాంగ్రెస్ నాయకులను నిలదీయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,మండలనాయకులు,కార్యకర్తలుపలువురు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిఆర్ఎస్ నాయకుడు బైరి అంజయ్య గౌడ్, వంగల రాజేందర్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇరుగురాల చిన్న వెంకటి, అనవేన నర్సయ్య కుమార్తె ఇటివల మరణించగ వారి కుటుంబాలను పుట్ట మధు పరామర్శిం చారు. రామగిరి మండలం పన్నూరు గ్రామంలో సల్పల కనకమ్మ, చిందం శారద లు ఇటివల మరణించగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పుట్ట మధు పరామర్శించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బీసీలకు రిజర్వేషన్ అవకాశం కల్పించడం వల్ల రాజ్యాధికారంలో బీసీలకు అవకాశం కలిగిందన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పరిపాలన కాలంలో బీసీలకు రాజ్యాధికారం అందరి ద్రాక్ష గానే ఉండేదని, అగ్రవర్ణాల ఆధిపత్యం లోనే రాజ్యాధికారం ఉండేదన్నారు. జనాభా దామాషా పద్ధతి ప్రకారం గా ఎవరు ఎంతో వారికి అంత వాటా కేటాయించడం న్యాయమైన పద్ధతిని వెల్లడించారు. ఎట్టకేలకు అధికారం కోసమో ఏమో కానీ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. మాయ మాటలతో.. మడమ తిప్పితే.. బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గురికాక తప్పదని హెచ్చరించారు. మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. బీసీ నాయకులు జంగపల్లి అజయ్, మల్లారం అరుణ్ కుమార్, కాస రవి, గసిగంటి అజయ్, అనవేన సదయ్య, ఆసం శ్రీనివాస్, రానవేణ రమేష్, కందుల నర్సింగం, మానక ఓదెలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు



**గంభీరావుపేట అక్టోబర్ 07 (జనం సాక్షి):**గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ హరిహర దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయిపద్మావతి అలవేలుమంగ సమేతశ్రీ వెంకటేశ్వర స్వామి గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరోగింపులో గరుడ వాహనం ముందు చిన్నారులు దాండియా కోలాటాలు డీజే పాటలతో నృత్యాలు చేస్తూ భక్తులను కనువిందు చేస్తున్నారు స్వామివారికి మహిళలు మంగళారతులు తీసుకువచ్చి దర్శించుకుంటున్నారు. గ్రామంలో గోవిందా నామస్మరణలతో మారుమోగాయి భక్తులు స్వామివారిని పెద్ద ఎత్తున దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటున్నారు బుధవారం ఉదయం వెంకటేశ్వర స్వామి రథోత్సవం కలదు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు పొందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో వేద పండితులు రామాచారి. రామయ్య పంతులు. సూర్య పంతులు. రాధాకృష్ణ గిరి.ఆలయ కమిటీ చైర్మన్ దొంతినేని పాపారావు. వైస్ చైర్మన్ జోగు సురేష్. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన మహానుభావుడు, కవిశ్రేష్ఠుడు మరియు ఆధ్యాత్మిక ప్రబోధకుడు. ఆయన సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను రామాయణంలో రచించి సమాజానికి అందించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో కె. లింగ నాయక్, రిజర్వు ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్, కృష్ణ, డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనం సాక్షి)
మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ చందర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మహర్షి వాల్మీకి ఆదికవి, ఆయన రచించిన రామాయణం నిత్యనూతన గ్రంథం. ఆయన చూపిన సత్యం, ధర్మం, న్యాయం మార్గం ప్రతి మనిషి జీవనానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, డిఎస్సీడీవో వెంకటేష్, డిఎం డబ్ల్యూ సతీష్ యాదవ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, నరేష్, అశావ్క్, జీవన్, శాంతయ్య, స్వామి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా పద్మావతి శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం హాజరైన కొండూరి

**గంభీరావుపేట అఅక్టోబర్07 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండల కేంద్రంలో పూసల సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. ఇట్టి కళ్యాణానికి ప్రజా ప్రతినిధులు కేడీసీసీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ నాయకులు పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించారు అనంతరం మహిళలు మంగళారతులు తీసుకువచ్చి స్వామి వారికి ఒడి బియ్యం సమర్పించారు. కళ్యాణం అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. . ఈ కార్యక్రమంలో మల్లు గారి నర్సాగౌడ్, పాపగారి స్వామిగౌడ్ , పూసల సంఘం, ముద్రకోలా ఆంజనేయులు. కావేటీ సత్యం. ముద్రకోల హనుమంతు. గుడ్ల వెంకటరాములు. కావేటి దశరథం కావేటి అనిల్ కుమార్ దేవరాజు బాలరాజు సంఘ సభ్యులు పూసల సంఘం కుల బాం ధవులు . గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు మందు ఇవ్వొద్దు



**ముస్తాబాద్ అక్టోబర్ 7 జనం సాక్షి**చిన్నారులకు దగ్గు, జలుబు రాగానే సిరప్‌ల వైద్యం ప్రమాదకరమని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. పిల్లలకు దగ్గు మందుల వాడకంపై జాగ్రత్తలు పాటించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ సూచనల మేరకు వైద్యులు, తల్లిదండ్రులకు వైద్య ఆరోగ్యశాఖ సోమవారం అడ్వయిజరీ జారీ చేసిందిరెండేళ్లలోపు బాలలకు దగ్గు మందు ఇవ్వొద్దని, ఐదేళ్లలోపు పిల్లలకూ సాధారణంగా సిరప్‌లు వాడొద్దని పేర్కొంది. ఐదేళ్లు దాటిన చిన్నారులకు అవసరమైన మేరకు వైద్యుల పర్యవేక్షణలో సరైన మోతాదులో తక్కువ కాలంపాటు సిరప్‌లు వినియోగించాలని సూచించింది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కూడా నాణ్యమైన తయారీ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులే రోగులకందించాలని కోరింది. ఇదిలా ఉంటే, 2025 మే నుంచి 2027 ఏప్రిల్ వరకూ గడువు గల ఎస్ఆర్-13 బ్యాచ్ కోల్డ్రిఫ్ సిరప్‌ను వాడొద్దని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరించింది.తమిళనాడులోని స్రేసన్ కంపెనీ తయారు చేసిన ఈ సిరప్ కలిగి ఉన్న వారు వెంటనే సమీప ఔషధ నియంత్రణ అధికారులకు అప్పగించాలని కోరింది. సంబంధిత ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-6969 అందుబాటులోకి తెచ్చింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాస్పత్రులకు ఈ సూచనలను తెలపడంతోపాటు కఠినంగా అమలు చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించింది. దగ్గుమందుపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరింది.

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియ నుంచి శాశ్వతంగా సభ్యత్వం రద్దు చేయాలి



**కమ్మర్పల్లి07అక్టోబర్(జనంసాక్షి)**దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడికి ప్రయత్నించిన సుప్రీం కోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ ను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి శాశ్వతంగా సభ్యత్వం రద్దు చేయాలని కమ్మర్పల్లి మండలం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.మంగళవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుంకరి విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాన న్యాయమూర్తి పై కోర్టు హాల్లో న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు విసిరే ప్రయత్నం చేయడన్నీ తీవ్రంగా ఖండిస్తూ భౌతిక దాడులు చేయడం దేశ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం అంటే దేశ ప్రజా స్వామ్యంపై భారత రాజ్యాంగంపై దాడి చేయడమే అన్నారు.ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా దాడికి ప్రయత్నించిన రాజేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మండల అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక కార్యవర్గ సభ్యులు కొంటికంటి నరేందర్, రామాంజనేయులు తదిత రులు పాల్గొన్నారు.

## సహ చట్టం 2005 20వ వార్షిక వారోత్సవాలు



**సదాశివ నగర్ అక్టోబర్ 7( జనం సాక్షి)** మండలంలోని తెలంగాణ ప్రభుత్వ మోడల్ పాఠశాల మరియు కళాశాలలో నిర్వహించడం జరిగినది. సదాశినగర్ మండలంలోని తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు కళాశాలలో సమాచార హక్కు చట్టం 2005 20వ వార్షిక వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ సహచట%శీ% పరిరక్షణ కమిటీ ఎం.ఏ.సలీం పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, బాల కార్మిక హక్కు చట్టం, బాల్య వివాహాల నివారణకు చట్టం, మొదలగు వారికి గురించి అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో సదాశినగర్ ఎమ్మార్వో ఏ. సత్యనారాయణ ఎస్సై పుష్ప రాజ్ ఎస్సై - 2 మాజీద్ కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, జిల్లా సలహాదారులు రాజేశ్వర్,, సహచట పరిరక్షణ కమిటీ జిల్లా సలహాదారులు మఠం విజయ్ కుమార్, ప్రతినిధులు ఈక శ్రీనివాసరావు, సాయిరాం, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఇట్లు ఎం.ఎ సలీం రాష్ట్ర డైరెక్టర్ పరిరక్షణ కమిటీ తెలంగాణ.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధి లోని మంథని మండలం గద్దలపల్లి గ్రామానికి చెందిన తోంబూరపు సుష్మ కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. సుష్మ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగళవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి సదరుబాధిత కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 07 (జనంసాక్షి):** మంగళవారం కలెక్టోరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వాల్మీకి మహర్షి జయంతిని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆదర్శమైన రామాయణం రచించిన వాల్మీకి సత్యం, ధర్మం, న్యాయం, సేవా వంటి విలువలను సమాజానికి చాటి చెప్పారని అన్నారు. సంస్కృత సాహిత్యంలో అయన సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఏవో సుధాకర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపును తొలగించాలని తహశీల్దార్‌కు తాసిల్దార్కు వినతి అందజేత

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 06 జనం సాక్షి...**మండల కేంద్రం గోపాల్పేట్ లో నివాస గృహాల సముదాయం సమీపంలో కొనసాగుతున్న వైన్స్ షాప్‌ను తొలగించాలని కోరుతూ కాలనీ వాసులు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.కాలనీకి దగ్గరలో వైన్స్ షాప్ కొనసాగుతున్న సందర్భంగా మద్యం సేవించి నివాస గృహాల సమీపంలో మూత్ర విసర్జన చేస్తుండడంతో ఇబ్బందులు కలుగుతు న్నాయని అన్నారు.కాలనీ మహిళలు సాయంత్రం వేళ పొలం పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్న సమయంలో మద్యం ప్రియులు దారి ఇవ్వకుండా ఇబ్బందులు కలుగజేస్తున్నారని పేర్కొన్నారు .కొందరు మద్యం సేవించి మతి తప్పి ఇళ్ళ సమీపంలోనే నిద్రిస్తున్నా రని వినతిపత్రంలో పేర్కొన్నారు.అందువల్ల అట్టి మద్యం దుకాణాన్ని తొలగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు.కాలనీ వాసులు సమర్పించిన వినతి పత్రం విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపిస్తానని తహశీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్‌కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథనిలో కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమాన్ని బిఆర్ ఎస్ నాయకులు నిర్వహించారు. ఇందులో భాగంగా వారు కొమురం భీమ్ చిత్ర పాఠానికి పూల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మంథని మండల శాఖ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీణ్, యూత్ అధ్యక్షులు కొండా రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు రాజు గౌడ్, గోబూరి వంశీ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్, ఎరుకల రవి, జంజర్ల శేఖర్, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కాయిత సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, వేల్పుల గట్టయ్య. మంతెన లక్ష్మీణ్, పుప్పాల తిరుపతి, జావీద్, ఇర్ఫన్, అసిఫ్ ఖాన్. బండారి శ్రీకాంత్, పోలు కనకరాజు, చిలుక సరయ్య, మబ్బు నాగరాజు, బోనాల నరేందర్, దాసరి దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి




**యైటింక్లయిన్ కాలని అక్టోబర్ 07 (జనం సాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయ ఆవరణలో మహర్షివాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జీఎం బండి వెంకటయ్య హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి మాట్లాడారు. ఒక సామాన్యుడు మహర్షిగా మారి రామాయణాన్ని రచించారని, రామాయణంలో 24వేల శ్లోకాలు, ఏడు స్కందాలు ఉన్నట్లు గుర్తు చేశారు. రామాయణంలో వివరించిన విదంగా మానవతా విలువలు, మానవ సంబందాలు ఇప్పటికి కూడా మనం పాటించే విధంగా రచించడం వాల్మీకి గొప్పతనమన్నారు. ఆయన జయంతినాడు మనం స్మరించుకోడం మన ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ జీగురు రవీందర్, డీజీఎం(ప) పి. అరవింద్‌రావు, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డీజీఎం వెంకటరాంచంద్ర, డీజీఎం (సి) ధనుంజయ్, డీవైపీఎంలు నలివెల్లి వేణుగోపాల్, నందికొండ వంశీధర్, సీనియర్ పీఓ ఎస్. సాధన్, ఎస్టేట్ అధికారి జే. సునీత, ఐటీ అధికారి ఆశ్విని, సెక్యూరిటీ అధికారి జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏపిఎం,ఏవో



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 7 జనం సాక్షి...**మండలంలోని మాల్తుమ్మెద సొసైటీ పరిధిలో గల ఆబేద్ నగర్లో ఖరీఫ్కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మండల ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్,ఏవో సాయి కిరణులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏపిఎం రామ్ నారాయణ గౌడ్,ఏవో సాయికిరణ్ మాట్లాడుతూ... రైతులు వరి ధాన్యాన్ని బయట దళారులకు అమ్ముకొని మోసపోవద్దని ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు సత్యమ్మ,వివో కార్యదర్శి యశోద,గ్రామ కార్యదర్శి అశోక్,ఐకెపి సీసీ నారాయణ,వివోలు రాజు,హేమలత,బుక్ కీపర్ ఏవన్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సాయం చేయరా



**ముస్తాబాద్ అక్టోబర్ 7 (జనం సాక్షి):**రోజు కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. తరుణంలో అనుకోకుండా అనారోగ్య పాలయ్యాడు కొమ్మెట రాజయ్య ముగ్గురు ఆడపిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ డబ్బులు లేక మధ్యలో చదువు మానేయడం జరిగింది. ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన కొమ్మెట రాజయ్యకు అనుకోకుండా లివర్ కిడ్నీలు డ్యామేజ్ అయినట్లు. కరీంనగర్ ప్రతిభ హాస్పిటల్ నిర్వాకులు తెలపడంతో రాజయ్య భార్య వినోద, ముగ్గురు ఆడపిల్లలు ఆందోళన చెందుతూనరు. ట్రీట్మెంట్ కొరకు డబ్బులు లేక దాతల కోసం ఎదురుచూపు దాతలు ముందుకు వచ్చి ఈ యొక్క నిరుపేద కుటుంబాన్ని కి ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నారు. ఫోన్ పే నెంబర్ 7095254882, పంపించి మా నాన్నను బతికించగలరని ముగ్గురు ఆడపిల్లలు వేడుకుంటున్నారు

# ఆర్జీ-2 ఏరియాలో క్వార్టర్లకు కౌన్సిలింగ్



**యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 07 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో 8వకాలనీ తోపాటు పోతన కాలనీలో గల ఖాళీ క్వార్టర్లకు యాజమాన్యం మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆర్జీ-2 ఏరియా, ఓసీపీ-1, జిడికె 11 ఇంక్లైన్‌లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు. క్వార్టర్ల కొరకు 149 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 74 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వీరిలో 53 మంది ఉద్యోగులు క్వార్టర్లను పొందారు. ఈ కౌన్సిలింగ్‌లో డీజీఎం (పర్సనల్) పి. అరవింద్ రావు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఎస్టేట్స్ అధికారి సునీత, డీవైసీఎం నలివెల్లి వేణుగోపాల్, ఈఈ (సివిల్) రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, అక్టోబర్ 7 (జనం సాక్షి):** ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భారత దేశమని,మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు.మంగళవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అధ్యక్షతన వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ వాల్మీకి ఒకప్పుడు దొంగ తనాలు చేసే జీవనం కొనసాగించేవాడని, తదుపరి దొంగతనాలు మానేసి గొప్ప రచయిత గా మహర్షి గా మారి రామాయణం రచించిన గొప్ప కవి అని కొనియాడారు. నేటి యువత అయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే.ఏ.వో రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్,సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్,సదానందం,వార్డు ఆఫీసర్లు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన డివిజన్, సబ్ డివిజన్‌ల ఎంపిక



**బోధన్, అక్టోబర్ 7 ( జనంసాక్షి ) :** ఉమ్మడి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డివిజన్ లకు, సబ్ డివిజన్ ల సెక్షన్లకు ప్రతి నెల కంపెనీ స్థాయిలో మరియు ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన డివిజన్లకు సబ్ డివిజన్లకు సెక్షన్లకు ర్యాంకింగ్ పద్ధతిలో మంగళవారం సీఎండి వరుణ్ రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డివిజన్ బోధన్ డివిజన్ మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సబ్ డివిజన్ రుద్రూర్ సబ్ డివిజన్ ఎంపిక చేయబడ్డాయి. ఈరోజు బోధన్ డివిజన్ సమీక్ష సమావేశంలో ఈ సందర్భంగా ఎండి ముక్తార్ డివిజన్ ఇంజనీర్ ను ఏడీఈలు, ఏఈలు సబ్ ఇంజనీర్స్ సన్మానించారు. అలాగే డిఈ రుద్రూర్ సబ్ డివిజన్ ఏడిఈ తోట రాజశేఖర్ మరియు సబ్ డివిజన్ ఏఇలు బుజ్జిబాబు ఫక్రుద్దీన్ గోపి గిరిధర్ బాలకిషన్ లను సన్మానించి స్టాఫ్ అందరినీ అభినందించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ, మనమందరం కష్టపడి పనిచేసి మన డివిజన్ మన సబ్ డివిజన్లను సెక్షన్లను కంపెనీ స్థాయిలో మొదటి స్థానానికి తీసుకురావడానికి చేయాలన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు నిరంతరం పనిచేస్తున్న కార్మికులను అభినందించారు. సమీక్షా సమావేశంలో ఏడిఈలు పి ప్రభాకర్ కే నగేష్ కుమార్ ఏఈలు, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో గుంత బస్సు ఎలా ఎక్కేది



**సదాశివ నగర అక్టోబర్ 7 (జనం సాక్షి)** పద్మాజివాడి ఎక్స్ రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైపు లీకేజీ వల్ల ప్రయాణికు లకు ఇబ్బంది కలుగుతుంది . రోడ్డు మధ్యలో లీకేజ్ అవ్వడం వల్ల వచ్చే పోయే వాహనాలకు ఇబ్బందిగా మారింది .అదేవిధంగా ప్రయాణికులు బస్టాండ్ లేకపోవడం వల్ల అక్కడనే నిలబడుతున్నారు. .కాబట్టి వాళ్లకు వచ్చే పోయే వాహనాల నుండి ఇబ్బంది కలిగి కలుగుతుంది. మిషన్ భగీరథ వాళ్లు వెంటనే చర్య తీసుకుని బాగు చేయవ లసిందిగా కోరుకుంటున్నారు. ప్రజలు ప్రయాణికులు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి



**మేడిపల్లి,అక్టోబర్7(జనంసాక్షి):** ఉమ్మడి మేడిపల్లి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మేడిపల్లి,భీమారం మండల ఎన్నికల సన్నాహక సమావేశం మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గారెన్స్ లో నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు..వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్ద పీట వేసేలా బీసీ రిజర్వేషన్లు కల్పించారని,తద్వారా అనేక మంది బలహీన వర్గాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయని తెలిపారు..రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సి ఎస్టీలు ఎదురు చూసిన వర్గీకరణ అమలు చేసారని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చెప్తూ ముందుకు పోవలన్నారు..రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు..కష్ట పడ్డ ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తానని తెలిపారు..అందరికి తప్పకుండా అవకాశాలు వస్తాయని రానున్న 10 సంవత్సరాలురాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలిపారు..కార్యకర్తలు నాయకులు చెప్పే సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు..ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ ఎన్నికల్లో అవకాశం రానివారు ప్రస్తుతం అవకాశం వచ్చినా అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు..ప్రతిపక్షాలు చేస్తున్న రాద్దాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవలన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉండాలన్నారు..పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు..అభ్యర్థుల ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలాక్ట్ పద్ధతిలో ఉంటుందని పేర్కొన్నారు..ఎవరి గౌరవానికి భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు..కొత్త పాత అని తారతమ్యం లేకుండా అందరూ కలసి గట్టుగా పని చేయాలని తెలిపారు.

# కాగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తాం



## స్థానిక ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**ముత్తారం అక్టోబర్ 07(జనంసాక్షి)** రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ముత్తారం మండలంలో విజయకేతనం ఎగరవెయ్యాలనే సంకల్పంతో మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్ ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో బిఆర్ ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేయాలంటే గ్రామగ్రామాన ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డులను చేరావేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడిందో నిలదీసి అడిగేందుకే బాకీ కార్డులకు రూపకల్పన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసారని తెలిపారు. నియోజకవర్గంలో పుట్ట మధు ఆదేశాలనుసారం మండల నియోజకవర్గ నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు,అందరం మండలంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ చేసిన మోసాలే నేడు ప్రజల చేతిలో పాశు పతాస్త్రాలుగా మారాయన్నారు. రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామంలో ప్రతి ఇంటి తలుపుతట్టి, కాంగ్రెస్ బాకీల బండారాన్ని ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ కార్డుకు విరుగుడే ఈ 'బాకీ కార్డు' అన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ, కౌలు రైతులకు రూ.15000,రైతు కూలీలకు రూ.12000,ఆటో అన్నలకు దాదాపు రూ.24,000 ఇచ్చారా? అని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500.. పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4,000, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు,అన్ని రకాల వారికి క్వింటాకు రూ.500 బోనస్,చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు వచ్చిందా? అని అడిగారు. రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీని కార్డులలో తెలుపుతామన్నారు.బిఆర్ఎస్ నాయకుల మీద ఎన్ని కేసులు పెట్టినా భయపడవద్దని ప్రతి ఒక్కరూ బార్డర్లో సైనికుల వలె పని చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయి ప్రజలకు న్యాయం జరిగే వరకు వదిలిపట్టేదే లేదన్నారు.మోసపోతే గోస పడతామని పదే పదే మంథని నియోజకవర్గ బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చెప్పారని, అదే ఇవాళ నిజం అవుతుందాన్నారు. ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే అసమర్థ పాలనలో రైతులు, నిరుద్యోగులు,మహిళలు, వృద్ధులు.. ఇలా అన్ని వర్గాల ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అత్తే చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ మాజీ నాయకులు ఓడ్నాల రాజు,జంగా తోపాటు తదితరులు పాల్గొన్నారు

# మహేష్ గౌడ్‌ను సన్మానించిన :సిఐ రాజు




**ముత్తారం అక్టోబర్ 07(జనంసాక్షి)** ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన గంట మహేష్ గౌడ్ ఇటీవలన విధులన టిజిపిఎస్సి గ్రూప్ 2 ఫలితాల్లో 143 ర్యాంక్ సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన సందర్భంగా మంగళ వారం సిఐ రాజు సన్మానించారు.ప్రస్తుతం సూపరింటెండింగ్ ఇంజినీర్ పెద్దపల్లిలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.కాగా గ్రూప్ 3 ఫలితాల్లో 21 ర్యాంకు సాధించాడు..ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా అని తెలిపారు. ప్రిపరేషన్ సమయంలో మార్గదర్శి గా ఉన్న మహావాది సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# సమాజ సేవలో లయన్స్ సేవలు అభినందనీయం..

## గవర్నర్ కోదండరాం..




**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఆధ్వర్యంలో 'మీల్స్ ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా కో-ఆర్డినేటర్ బంక రామస్వామి సారధ్యంలో 737 రోజులుగా నగరంలోని పేదలకు నిర్వీరామంగా నిత్య అల్పాహార వితరణ చేపడుతున్నారు. దిగ్విజయంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అధ్యక్షులు వడ్లకొండ ఎల్లప్ప, కార్యదర్శి ముడతనపల్లి సారయ్య, కోశాధికారి రాజేంద్ర కుమార్ అధ్యక్షతన మంగళవారం సోమారపు భారతి-సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని అల్పాహార వితరణ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్-320జీ గవర్నర్ సింహరాజు కోదండరాం, అతిథులు మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, హనుమండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ రామగుండం లయన్స్ క్లబ్ శాశ్వత ప్రాజెక్టుల్లో భాగంగా ఈ ప్రాంత అంగ వైకల్యులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేస్తున్నారని, మినరల్ వాటర్ ప్లాంట్ తదితర కార్యక్రమా లలో భాగంగా గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంత పేద ప్రజలకు నిత్య అల్పాహార వితరణ చేస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ ముద్దసాని ప్రమోద్‌కుమార్ రెడ్డి, కజంపురం రాజేందర్, పి. మల్లికార్జున్, తానిపర్తి విజయలక్ష్మి- గోపాలరావు, గుండ వీరేశం, గూడ రాజు, స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మంత్రులకు ఘన స్వాగతం పలికిన పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



**ఎలిగేడు,అక్టోబర్ 07 (జనంసాక్షి) :**
వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి అదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బుధవారం తననివాసం శివపల్లి,లో ఎమ్మెల్యే విజయరమణారావు మంత్రులకు,ఘన స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి,స్థానిక సంస్థల ఎన్నికలలో, విధివిధానాలపై, మంత్రులతో ఎమ్మెల్యే విజయ రమణారావు చర్చించారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లారు.



## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మోహన్ పటేల్

**పెద్దపల్లి,అక్టోబర్ 07(జనంసాక్షి) :**
మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ తెలిపారు. హైదరాబాద్ లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయం మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈమేరకు మోహన్ పటేల్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు మోహన్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ. 40 లక్షలు మంజూరు

## ఎమ్మెల్యే విజయరమణా రావుకు గ్రామస్థుల కృతజ్ఞతలు



**పెద్దపల్లి,అక్టోబర్ 07(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం పెద్దకల్వల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మానం కోసం రూ. 40 లక్షలు మంజూరు చేయించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. గ్రామస్థుల కోరిక మేరకు ఆలయాన్ని అభివృద్ది చేసేందుకు నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లిలో ఆయన నివాసంలో గ్రామస్థులకు ఎమ్మెల్యే మంజూరు పత్రం అందజేశారు. నిధులు మంజూరు చేపించిన ఎమ్మెల్యే విజయరమణా రావుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారెంగుల రమేష్, మాజీ ఎంపీటీసీ ఉప్పు కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ అర్కుటి సంతోష్ యాదవ్, డాక్టర్ రమేష్, ఉప్పు సత్తి పటేల్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 07(జనంసాక్షి) :**
ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ తిప్పరాజు రమేష్ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రమేష్



**సుల్తానాబాద్, అక్టోబర్ 07(జనంసాక్షి) :**
పట్టణంలోని స్థానిక 3వ వార్డులో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుపడేలా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా,వార్డుల వెంట స్వచ్ఛ ఆటో ట్రాలీల ద్వారా తడి పొడి చెత్తను వేరుచేసి అందించాలని ,రోడ్లపై చెత్తను పడ వేసే వారికి జరిమానా విధిస్తామని , స్వచ్ఛ సుల్తానాబాద్ కి పట్టణ ప్రజలు సహకరించాలని సూచించారు. మెయిన్ రోడ్లలో పిచ్చి మొక్కలను ,గడ్డిని ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా తొలగించే పనులని పరిశీలించి, ప్లాస్టిక్ వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించేలా తగు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్,శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## 'ఖని'లో వాల్మీకి మహర్షి జయంతి..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామాయణ మహాకావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించు కొని రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ మహానీయుని చిత్రపటానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతిప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సెక్రెటరీ ఉమా మహేశ్వర్‌రావు,అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు,ఎసిపి శ్రీహరి, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు,ఎఇ తేజస్విని, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టిఎంసి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం




**పెద్దపల్లి,అక్టోబర్ 07(జనంసాక్షి) :**
దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని పెద్దపల్లి బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిళ్ల రాజనర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజని, భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత, లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తుందని అన్నారు. దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ, ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదన్నారు. దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలని ఆకాంక్షించారు. దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు.



## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దాడి

# హేయమైన చర్య: ఆకుల బాబు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనంసాక్షి)**

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి ప్రయత్నాన్ని టిఎస్ యుటిఎఫ్ కామారెడ్డి జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు అన్నారు.ఆకుల బాబు మాట్లాడుతూ కుల దురహంకారం, మత ఆగడాలు, సనాతన ధర్మము పేరు మీద దాడులు నేడు దేశమంతటా రాజ్యమేలుతున్నాయి. రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల ఏమాత్రం గౌరవం లేని అనాగరిక, అసాంఘిక మత వాద శక్తులు విచ్చలవిడిగా విజృంభిస్తు ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు . వీటిని కట్టడి చేయాల్సిన పాలకులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారిని ప్రోత్సహిస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు.సిజెఐ పై దాడికి ప్రయత్నించిన అడ్వకేట్ కిశోర్ రాకేశ్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తోంది.పాలకుల అండతో మతవాదులు దళితుల పై,స్త్రీలపై నిత్యము దాడులు చేస్తూనే ఉన్నారు.పాలకుల ద్వారా రక్షణ లేక కోర్టుల ద్వారానే చట్టాన్ని,రాజ్యాంగాన్ని రక్షణ దొరుకుతుందని చిన్న ఆశతో ఉన్న దళితులకు అలాంటి అత్యున్న త న్యాయ స్థానాలపై మతవాదులు దాడి చేస్తే ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుంది.బిలికిస్ బానో పై లైంగిక దాడి చేసిన వారిని సకల మర్యాదలతో సన్మానం చేసిన సంస్కృతి మనది.ఈ కోర్టు ద్వారానే వారికి మళ్ళీ జైలుకు వెళ్లారు.ఇలా కోర్టుల మీద ప్రజలకు కొంచెం నమ్మకం ఉంది.అలాంటి కోర్టులమీద అత్యున్నత న్యాయమూర్తి మీద దాడి అంటే మొత్తం దేశ గౌరవం మీదనే దాడి జరిగినట్టు. కావున కిషోర్ పై దేశద్రోహం కేసు నమోదుచేసి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సంఘటనను దళితులు, ప్రజాస్వామిక వాదులు రాజకీయ పార్టీలు ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, రాజవర్ధన్,ఉపాధ్యక్షులు సాయిగౌతము,నారాయణ, నాంపల్లి, బాలయ్య,రత్నం,రామకృష్ణ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 07 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోలి ప్రతి మంగళవారం లయన్స్ క్లబ్ భవనంలో కంటి పరీక్షలు నిర్వహించారు, అందులో భాగంగా 24 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా నలుగురిని కంటి ఆపరేషన్ల నిమిత్తం బోధన్ లయన్స్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగిందని కంటి వైద్య సహాయకులు అజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్, కోశాధికారి మేకల గాలయ్య, జోన్ చైర్మెన్ కోట్టురి సంతోష్,సీనియర్ లయన్స్ సభ్యులు మేకల విఠల్, ఎం. ఏ.రషిద్, కిషోర్ దాస్ (డీసీ), లయన్స్ క్లబ్ సభ్యులు కార్తీక్ పటేల్, మైత్రి కిరణ్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**నిజాంసాగర్ అక్టోబర్ 7 (జనంసాక్షి)**

మహ్మద్ నగర్ గ్రామ శివారులోని అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని ఇసుక ట్రాక్టర్లు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. నిజాంసాగర్ మహమ్మద్ నగర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో వాగుల్లో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా కొనసాగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.





**కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 7 (జనం సాక్షి) :**

రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కజరిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంఘాల రుణ బకాయిల పర్యవేక్షణ వెను వెంటనే చేయాలి





**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 7 జనంసాక్షి...**

మండలంలోని ధర్మారెడ్డి గ్రామీణ బ్యాంకు పరిధిలోని గ్రామ సంఘ సహాయకులకు,సెర్ప్ సిబ్బందికి స్వయం సహాయక సంఘాల రుణబకాయిలు పర్యవేక్షణ మరియు బ్యాంకు లింకేజీ వితరణ సంబంధించి సిబిఆర్ఎం సమావేశాన్ని ధర్మారెడ్డి గ్రామీణ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐకెపి ఏపీఎం రామ్ నారాయణ గౌడ్ మరియు బ్యాంక్ మేనేజర్ జ్ఞానేశ్వర్ కుమార్ మాట్లాడుతూ...గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలు ప్రతినెల రుణ వాయిదాలు సక్రమంగా చెల్లించాలని లేనిచో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సభ్యులను కట్టే విధంగా సిబ్బంది మరియు గ్రామ సంఘ రికవరీ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని అదే విధంగా సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగించాలని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ముత్యంరెడ్డి,సీసీలు దత్తు,రషీద్,రవి,సావిత్రి,వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాలు,గ్రామ సంఘ సహాయకులు,బ్యాంకు మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 దుర్వినియోగం చేసిన వ్యక్తికి జైలు శిక్ష

**ఆర్మూర్, అక్టోబర్ 7 ( జనంసాక్షి):**

అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ డయల్ 100 ను పదేపదే దుర్వినియోగం చేసినందుకు ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలోని ఒక వ్యక్తికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన మాణిక్వాడ్ లాలెష్ డయల్ 100కు పలుమార్లు కాల్ చేసి దుర్వినియోగం చేస్తూ,ఎలాంటి వివరాలు ఇవ్వకుండా,పోలీసుల సమయాన్ని వృధా చేశాడు. డయల్ 100 దుర్వినియోగం చేసిన లాలేష్ ను గుర్తించి అతనిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మాణిక్వాడ్ లాలేష్ చేసిన చర్యలకు ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజుల జైలు శిక్ష విధించారు.బాధితులకు అత్యవసరమైన హెల్ప్ లైన్ ను దుర్వినియోగ చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆర్మూర్ పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూజలు, అన్నదానం



**ఆర్మూర్,అక్టోబర్ 7(జనంసాక్షి):**

హిందు వాహిని కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు.పౌర్ణమి సందర్భంగా అన్నదాతగా సాత్పుతే సంతని సౌజన్య గణేష్ ( రేణుక జువెలర్స్) వ్యవహరించారు.పెద్ద సంఖ్యలో భక్తులు, హిందూ వాహిని సభ్యులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి అన్నదానం నిర్వహిస్తామని చెప్పారు. స్వామి కృప భక్తులపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 07 (జనం సాక్షి) :**

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన కందకుల శంకరప్ప కుమారుడు మనోజ్ కొమురం భీం జిల్లాలోని ఆసిఫాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నందు ఎంబీబీఎస్ లో ఉచిత సీటు సంపాదించడంతో బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు అజయ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్, కోశాధికారి మేకల గాలయ్య, జోన్ చైర్మెన్ కోట్టురి సంతోష్, సీనియర్ లయన్స్ సభ్యులు మేకల విఠల్, ఎం. ఏ. రషిద్, కిషోర్ దాస్ (డీసీ), లయన్స్ క్లబ్ సభ్యులు కార్తీక్ పటేల్, మైత్రి కిరణ్ పాల్గొన్నారు.

## ముస్తాబాద్ శివకేశ ఆలయంలో ఘనంగా రథోత్సవం



**ముస్తాబాద్ అక్టోబర్ 7 (జనం సాక్షి):**

ముస్తాబాద్ మండలం లో ముస్తాబాద్ శివకేశ ఆలయ కమిటీ చైర్మన్ మిరుదొడ్డి శేరయ్య ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా పూర్వ వీధుల్లో రథం తిరుగుతూ ఊరేగిస్తారు. తిరుగుతూ రథోత్సవం లో భాగంగా అధిక సంఖ్యలో మహిళలు అదే సంఖ్యలో పాల్గొని మంగళారతులు సమర్పించిన భక్తులు పురుషులు భజన మండలి పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ మంగళహారతులు దేవునికి సమర్పిస్తున్నారు రథోత్సవం ఊరేగింపు సందర్భంగా భక్తులు వారి ఇంటి దగ్గరే మంగళ హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్ మండల ప్రజా ప్రతినిధులు స్థానిక ఎస్సై గణేష్ బందోస్తమధ్య అలాంటి సంఘటన లేకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యువతి యువకులు తల్లి తండ్రుల మాట వినాలి

## లయోలా ఉన్నత పాఠశాలలో పలు నేరాల పై అవగాహన కార్యక్రమం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనంసాక్షి)**
కామారెడ్డి టౌన్ లిమిట్స్ లేయోలా ఉన్నత పాఠశాల లొ షి టీమ్స్. సైబర్ నేరాలు.మాదక ద్రవ్యాలు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమంమంగళవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ.ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే కామారెడ్డి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్. రాజారామ్ సార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై పిసి. ప్రవీణ్ అవగాహన కల్పించారు టోల్ ఫ్రీ నెం.1930 కామారెడ్డి షి టీమ్స్ సభ్యులు డబ్ల్యూ పిసి.సౌజన్య పి సి ఎస్.భూమయ్య. భాను అవగాహన కల్పించారు.నెం 8712686094 అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్, మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని మానవ అక్రమ రవాణపై మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలుపై బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలపట్ల బరోసా టీమ్ అవగాహన కల్పించారు. యువతి యువకులు తల్లి తండ్రుల మాట వినాలని వారిని గౌరవించాలని సేల్ ఫోన్స్ యూట్యూబ్.ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్,రామంచ తిరుపతి. యు.శేషారావు పి సి ఎస్. ప్రభాకర్. సాయిలు పాటల మాటల ద్వారా అవగాహన కల్పించారు. కామారెడ్డి షి టీమ్స్ సభ్యులు పిసి. భూమయ్య డబ్ల్యూ పిసి.ప్రవీణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ సబ్ఇన్స్పెక్టర్. రాజారామ్ మహిలా బ్లూకోట్స్ లేయోలా ప్రిన్సిపాల్. వీరాచారీ మరియు డైరెక్టర్ ఫహీమ్. మరియు సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం నిర్వహించారు.

# విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా సిబ్బంది భాగస్వామ్యం కావాలి

## జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ



**వీణవంక సెప్టెంబర్ 7 (జనంసాక్షి):**
వీణవంక విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా సిబ్బంది భాగస్వామ్యం కావాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి అన్నారు.వీణవంక మండల పరిధిలోని మహిళా పోలీసు సిబ్బంది,జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.

**విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా**
సిబ్బంది 'సేఫ్ హ్యాండ్స్ విత్ తెలంగాణ పోలీస్-నారీశక్తి ఇన్ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్'అనే థీమ్‌తో మండల కేంద్రంలోని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఇటీవల మహిళా నారీ శక్తి కార్యక్రమ సారాంశాన్ని తెలిపేందుకు ఈ సమావేశం నిర్వహించినట్టు తెలిపారు.పోలీసు శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారన్నారు. మహిళలకు మహిళా పోలీసులు అందుబాటులో ఉండి వారిలో ఆత్మస్థయిర్యం పెంపొంది స్తారన్నారు. మహిళా పోలీసులను బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు,డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు,ధర్నాలు,రాస్తారోకోలు వంటి శాంతి భద్రతల విధులకు కేటాయిస్తామన్నారు.డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడంలో మరింత క్రియాశీలంగా భాగస్వాములను చేస్తామని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి,మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి విగ్రహానికి వెండి కిరీటం, మకర తోరణం వితరణ

## ఐఎన్టీయూసి పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నీరటి శంకర్

**సుల్తానాబాద్,అక్టోబర్ 07(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో గల అభయాంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయల విలువగల వెండి కిరీటం, పంచలోహాలతో తయారుచేసిన మకర తోరణం, జిల్లా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకులు నీరటి శంకర్ అందజేశారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరమశివుడు, అభయాంజనేయ స్వామి ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కష్టాలు తొలగి రైతులు అభివృద్ధి బాటలో నడవాలని కోరారు. భక్తిశ్రద్ధలతో పూజిస్తే, ఎంతటి అసాధ్యమైన పని అయినప్పటికీ, సుసాధ్యం అవుతుందన్నారు.అలాగే దేవాలయాలకు సహాయం చేసేటప్పుడు కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా, దేవాలయాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులందరికీ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, శంభులింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వేగోళంశంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, పురం హరికిషన్ రావు, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్లు కనుకుంట్ల ప్రమీల శ్రీనివాస్, పెగడ శ్యామ్, పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్,లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్ చొప్పరి సుమన్,మాజీ పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఉస్తేం రవి, పురం ప్రేమ్ చందర్ రావు, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు,మేకల రాజయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి, మహేందర్, పదమూడవ వార్డు ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ సామల యమునా హరికృష్ణ ,పురం రమణ,బిజెపి నాయకులు వేగోళం శ్రీనివాస్ పూసాల సాంబమూర్తి,తమ్మనవేణి సతీష్, తిరుపతి రెడ్డి, వలస నీలయ్య, ఆగండ్ల శంకర్,నాగమల్ల ప్రశాంత్, చొప్పరి రాజు, పూసాల అంజయ్య,వేగోళం మధుకర్,పూసాల రాజ్ కుమార్,నీరటి శంకర్,కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని నిరసిస్తూ నిరసన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనం సాక్షి)
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై నిన్న రోజున జరిగిన దాడిని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం మహనీయుల విగ్రహాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిజెఐ పై దాడి చేయడం అంటే భారత రాజ్యాంగం మీద ఈ దేశ ప్రజల మీద దాడి చేసినట్టే అన్నారు.సీసీఐ పై దాడి చేసిన న్యాయవాది మీద దేశద్రోహం కేసు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేశారు.బిజెపి మోడీషా పాలనలో దేశ అత్యున్నత న్యాయ న్యాయమూర్తి పై దాడితో న్యాయవ్యవస్థను ప్రభావితం చేసి పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకొనే ప్రయత్నంలో భాగంగానే ఈ దాడి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ న్యాయవాది క్యాతం సిద్ధిరాములు, కొత్తపల్లి మల్లన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్, బీసీ సంఘం సాప శివరాములు, టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్, ఎస్సీ ఎస్టీ ఉపదేశ సంగం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకటి, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది ఎల్ ఎన్ ఆజాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదా%శీ% అరుణ్,బివిఎం జిల్లా అధ్యక్షులు బుల్లెట్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల రాజనర్సింహ, సంగి రాజలింగం, కొత్త నరసింహులు, పడిగ రాజు, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిజేఐ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - న్యాయవాదుల విధుల బహిష్కరణ





**సుల్తానాబాద్,అక్టోబర్ 07(జనంసాక్షి)**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయై పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దుశ్చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేయడం హేయమైన చర్య అని,ఇలాంటి ఘటనలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఇటీవలి కాలంలో న్యాయవాదులపై కూడా దాడులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు.న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, ఆలూరి శ్రీనివాసరావు, ఓద్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివ కృష్ణ, బొబ్బిలి శ్యామ్, యుగంధర్, స్నేహ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాల్లో వెంటనే లాభాల బోనస్ జమ చేయాలి

## సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్



**మంథని, (జనంసాక్షి) :**
సింగరేణి యాజమాన్యం అధికారుల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నేటి వరకు కాంట్రాక్టు కార్మికుల ఖాతాలలో లాభాల బోనస్ జమ కాలేదని, వెంటనే వారి ఖాతాల్లో లాభాల బోనస్ జమ చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ సింగరేణి యాజమాన్యాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. సింగరేణి ఎంప్లాయిస్ కి 29 వ తేదీన వారి ఖాతాలో సింగరేణి యాజమాన్యం జమ చేసినప్పటికి సింగరేణి యాజమాన్యం అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇంకా ఆర్జి3 ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్ అకౌంట్ లో డబ్బులు జమ చేయలేదన్నారు. కొన్ని టెండర్స్ అయిపోయినవి వాళ్లకు వేస్తే కార్మికులకు ఇస్తారో ఇవ్వరో అనే పెరుతుతో అట్లాగే కాంట్రాక్టర్స్ 10 శాతం ఇవ్వాలని అడుగుతున్నారు అని అధికారులు చెప్తున్నారు ఈ కారణం చేత అధికారులు కాలయాపన చేస్తు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం అధికారులు కాంట్రాక్టర్స్ తమ మొండి నిర్లక్ష్య వైఖరిని విడనాడీ తక్షణమే కాంట్రాక్టర్స్ ఖాతాలో లాభల బోనస్ జమ చేసి ఆర్జి 3 లోని అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికుల అకౌంట్ లోకి జమ చేపించాలని డిమాండ్ చేశారు.



## గుండెపోటుతో సీనియర్ విలేకరి మృతి

### శోకసముద్రంలో కుటుంబ సభ్యులు, విలేకరులు

**బోధన్, అక్టోబర్ 7 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణం ఎరాజ్ పల్లి గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ బోధన్ ఆర్సీ ఇంచార్జి జంగం ఉమా కాంత్ (58) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. వివిధ పత్రికలలో పనిచేసిన జంగం ఉమాకాంత్ ఆంధ్రప్రభలో ఆర్సీ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. ఉమాకాంత్ కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉమాకాంత్ మరణించాడనే వార్త తెలుసుకున్న విలేకరులు హుటాహుటినా వారి ఇంటికి వెళ్ళి ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. ఈ మేరకు విలేకరులు వినాయక్ రాజు, గడ్డం గంగులు, కృష్ణ, బలరామ రాజు, సాయిలు, రవి, లింబూరి లక్ష్మణ్, రమేష్, అబ్దుల్లా, రాజేష్, రమేష్, సాంబశివరావ్, సంగమేశ్వర్, జగన్, మల్లిఖార్జున్, అబ్బయ్య, సురేష్, విజయ్ తదితరులు నివాళులు అర్పించారు.

## చెరువుల పనులను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్

**ముస్తాబాద్ అక్టోబర్ 7( జనంసాక్షి):**
ముస్తాబాద్ మండలంలో పోతుగల్ వీర సముద్రం, గూడెం గొప్ప సముద్రం, పనులను పరిశీలించిన నాణ్యత నియంత్రణ విభాగం నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ ప్రవీణ్ కుమార్, నామాపూర్ నీటిపారుదల శాఖ నూతల బిల్డింగ్ పనులను పరిశీలించారు. నీటి పదుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రాబోవు సీజన్ కు రైతులకు అందుబాటులో ఉండి కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందించే విధంగా కృషి చేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ శరత్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనాథ్, ఇంజనీర్ ప్రశాంతు డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ ,ప్రవీణ్, సూపర్ వెదర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.





## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవు..

### ముత్తారం ఎస్సై రవికుమార్..

**ముత్తారం అక్టోబర్ 07(జనంసాక్షి)**
ఎన్నికల ప్రవర్తన నియమావళిపై మంగళవారం ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్ అవగాహన కల్పించారు.ముత్తారం మండలం పోతారం గ్రామంలో రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో శాంతి భద్రతలకు విఘాంతం కలుగకుండా ఉండాలని తెలిపారు.గ్రామంలో ప్రజలతో మమేకమై అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి ఎలాంటి గొడవలు సమస్యలు గాని తలెత్తకుండా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు, అంతేకాకుండా గ్రామంలో అందరూ ప్రజలతో సోదర భావంతో మెలగాలని,ఎన్నికల నియమ నిబంధనలు పాటించి గ్రామ ప్రజానీకం సహకరించాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వి పి ఓ శ్రావణ్ రెడ్డి,పోలీసు సిబ్బంది రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సుప్రీం సీ.జె దాడి ఘటనపై న్యాయవాదుల నిరసన!

**జగిత్యాల్ అక్టోబర్ 07(జనం సాక్షి):**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ జగిత్యాల జిల్లా న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు ర్యాలీగా బయలుదేరి తహసీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ... సుప్రీంకోర్టులో జరిగిన ఘటనను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. న్యాయవాద వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకొని రావాలని ఈ సందర్భంగా కోరారు. న్యాయవాద ముసుగులో ఉన్న చాందసవాదుల వల్ల న్యాయవ్యవస్థ భ్రష్టు పట్టిపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో జరిగిన ఘటన ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసులు నమోదు చేయాలని, అంతేగాక తన వెనకాల ఉన్న అసాంఘిక శక్తులను విచారణ సంస్థలు బయటకు తీయాలని డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బిరుదుల లక్ష్మణ్, ఎండీ సలీమ్, కూర్మాచలం ఉమా మహేష్, గుడికందుల మహేష్, చిర్ర దిలీప్, కరుణాకర్, పురుషోత్తం, అక్బర్, సంతోష్, రాజన్న, ఫజిల్, రవి, వెంకటేష్, నిఖిల్, సాయి, కిరణ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.






## వాల్మీ జయంతి వేడుకలు..

**గంభీరావుపేట అక్టోబర్0 7 (జనంసాక్షి):**
గంభీరావుపేటమండల కేంద్రంలోనీ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున వాల్మీకి జయంతి వేడుకలు సందర్భంగా వాల్మీకి సంఘ సభ్యులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకల ఎనిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మండ్ల బాలరాజు, ఉపాధ్యక్షులు మండ్ల రాములు మరియు మని ,లక్ష్మణ్ , భాను, స్వామి, నారాయణ, పెంటయ్య, నవీన్, రవి, శ్రీనివాస్, నరసయ్య, సాకేత్, దినేష్, ఎల్లవ్వ, రవి, శ్రీనివాస్, కిష్టయ్యతో పటు పలువురుసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ ని కలిసిన మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనం సాక్షి)**
ఎంపీ ని కలిసిన: జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డిజహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు సురేష్ షట్కర్ ను జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు, వారికి సరైన సమయంలో సరైన గౌరవం అందిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి ఐక్యంగా కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా పనిచేయాలని సూచించినట్లు మోహన్ రెడ్డి తెలిపారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి(సీజేఐ) దాడిని ఖండిస్తూ

**మల్లాపూర్, అక్టోబర్07 (జనం సాక్షి)**
విచారణ సమయంలో జరిగిన దాడి ఘటనపై మల్లాపూర్ మండల అంబేద్కర్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మంగళవారం రోజున మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలు, బలహీన వర్గాలు న్యాయం కోసం ఎదురుచూసే చివరి ఆశ్రయం సుప్రీంకోర్టే అని అన్నారు. అ లాంటి పవిత్రమైన న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం చాలా బాధాకరమఅన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా న్యాయమూర్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని న్యాయ వ్యవస్థను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.న్యాయం ఉన్న దేశంలోనే ప్రజాస్వామ్యం బలంగా నిలుస్తుంది. న్యాయమూర్తుల పట్ల గౌరవం చూపడం అంటే దేశ రాజ్యాంగం పట్ల గౌరవం చూపినట్లని,అందరూ చట్టపరమైన మార్గంలోనే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి అని కోరారు..అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పులేరి రాము, అకుతోట నర్సయ్య, బండారి రమేష్, మాట్ల బుచయ్య,దళిత రాజు,రంజిత్,ప్రభాకర్, నరేష్ పాల్గొని నిరసన తెలిపారు.



## ఎర్రం సత్యం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు..



గోదావరిఖని, జనంసాక్షి :
జద్చర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు గౌతమ్ వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ వ్యవస్థాపకుడు అమంచ గౌతమ్.ఈ కార్యక్రమంలో సాయి, రవి తదితరులు ఉన్నారు.

## ఆర్‌జీ-1లో ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి జయంతి..

**గోదావరిఖని, జనంసాక్షి :**



ఆర్‌జీ-1 ఏరియాలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జీఎం కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ముందుగా ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఆదికవి శ్రీవాల్మికి మహర్షి, శ్రీమద్రమాయణ ఆదికావ్యం వ్రాసారని, సాధారణ వ్యక్తిగా, రత్నకరుడుగా కుటుంబాన్ని పోషించటానికి దారి దోపిడీలు చేస్తూ ఉండేవాడని ఒక సదర్బంలో మహానుభావుల సాంగత్యంలో పరివర్తన చెంది,తపస్సుచేసి గొప్పమహానుబావుడుగా మారి శ్రీమద్రామాయణ కావ్యాన్ని వ్రాసాడన్నారు.ఈ వేడుకలను జరుపుకోవడం ఆదర్శప్రాయంగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ఓటు జిఎం చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి,ఏరియా ఇంజనీర్ రాంమోహన్, మోహన్‌రావు, సీనియర్ పీఓలు హన్మంతరావు,శ్రావణ్‌కుమార్, ఏఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, జియం కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో సింగరేణి ఉద్యోగి మృతి..

**రామగుండం, జనంసాక్షి :**



అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన శ్రీపతి రవీందర్ గౌడ్(50)అనే సింగరేణి కార్మికుడు.డెంగ్యూ వ్యాదితో మంగళవారం మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా జ్వరం రావటంతో గత శుక్రవారం చికిత్స నిమిత్తం గోదావరిఖనిలోని అస్పత్రికి వెళ్లగా. పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ వెళ్లాలని సూచించటంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ అస్పత్రిలో చేర్పించారు.అక్కడ జ్వరం అధికం కావటంతో పాటు ప్లేట్లెట్స్ తగ్గి డెంగ్యూ జ్వరం సోకినట్లు తెలిపారని.చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. కాగా మృతునికి తల్లి రాదమ్మ. భార్య శశికల.కుమారుడు నిఖిల్‌గౌడ్, కూతురు సంకీర్తన ఉన్నారు.కాగా అతని స్వగ్రామం పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూరు.కాగా,గత 30సంవత్సరాల క్రితం పెద్దంపేట గ్రామంలో శాంతినికేతన్ అనే ప్రయివేట్ పాఠశాల స్థాపించి.ఎందరో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించాడు.అయన పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు నేడు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. అయన మరణంతో అయన శిష్యులు, గ్రామ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు.అయన అకాల మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## కేటీఆర్‌ను కలిసిన ‘కోలేటి’ ..


గోదావరిఖని, జనంసాక్షి :
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా మంగళవారం ఉదయం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలెటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక విషయంపై చర్చించారు.



## 32వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న వై కే ఫౌండేషన్ రాష్ట్ర నాయకులు మడ్డి సాయికిషోర్ గౌడ్

**- ప్రజా సేవే మా లక్ష్యం - మడ్డి సాయి కిషోర్ గౌడ్**

**సుల్తానాబాద్,అక్టోబర్ 07(జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి అరుదైన ఓ నెగటివ్ రక్తం అవసరం ఉందని,అని వై కే ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా స్పందించిన సాయికిషోర్ గౌడ్, మైత్రి బ్లడ్ బ్యాంక్ లో 32వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు.ఈ సందర్బంగా బాధిత కుటుంబ సభ్యులు వై కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్,గౌరవ అధ్యక్షులు విజేందర్ రెడ్డి పలువురు సాయికిషోర్ గౌడ్ కు,కృతజ్ఞతలు తెలిపారు.



# ఓ మద్యం షాపు లీలలు అంత ఇంత కాదు..

**- నిబంధనలకు విరుద్ధంగా మద్యం దిగుమతి..? - సీసీ కెమెరాలు ఉన్న ప్రత్యేక వాహనంలో దిగుమతి..**



రామగుండం, జనంసాక్షి :
రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల కాలపరిమితితో గతేడాది రాష్టంలో మద్యం టెండర్లు పిలిచిన విషయం అందరికి తెలిసిందే. ఇందులో భాగంగా రామగుండం పట్టణంలో ఒకటి.అంతర్గాం మండల కేంద్రంలో ఒకటి చొప్పున వేరువేరుగా ఇద్దరు వ్యాపారులు మద్యంషాపులు పొందారు.వీరికి అప్కారీశాఖ నిబంధనల ప్రకారం మంచిర్యాల జిల్లాకు చెందిన డిపో నుండి మాత్రమే ప్రత్యేక వాహనం ద్వారా అధికారికంగా మద్యం సరఫరా చేస్తారు.కానీ ఒక మద్యంషాపు నిర్వాహకుడు మాత్రం నిబంధనలకు విరుద్దంగా తన స్వంత వాహనంలో పలుమార్లు కరీంనగర్ డిపో నుండి అక్రమంగా బీర్ల పెట్టెలను దిగుమతి చేస్తుంటాడని విశ్వసనీయ సమాచారం.ఇటీవల జరిగిన దసరా పండగ సమయంలో కూడా సాయంత్రం పూట పలుమార్లు భారీగా బీర్ల పెట్టెలు దిగుమతి చేసినట్టు స్థానికంగా చర్చ జరుగుతుంది.మద్యంషాపు ఎదుట సీసీ కెమెరాలు సైతం ఉంటాయని, నిఘా నేత్రాల ఆధారంగా అప్కారీశాఖ అధికారులు నిస్పక్షపాతంగా..లోతుగా విచారణ చేపడితే అసలు నిజం బయట పడుతుందని,అ మద్యంషాపు లీలలు అంతఇంత కాదని స్థానికంగా పలువురు చర్చించుకుంటున్నారు.

**చట్టపరంగా కేసు నమోదు చేస్తాం:ఆప్కారీ సీఐ మంగమ్మ:**
ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదని, పరిశీలన చేసి నిబంధనలకు విరుద్దంగా ఎవరు నడుచుకున్న ఉపేక్షించేది లేదు.చట్టపరంగా కేసు నమోదు చేస్తాం.

## పోషకాహారం తీసుకుంటే చిన్నారులకు, తల్లులకు ఎంతో మేలు

**ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి. కళావతి**



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 07, (జనంసాక్షి) :**
ధాన్యాలు, చిరుధాన్యాలు, సీజన్‌లో దొరికే పండ్లు, కూరగాయాలు, ఆకుకూరలు తల్లులు తింటే చిన్నారులకు కూడా పౌష్టికాహారం అంది చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి. కళావతి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం సందర్భంగా మహోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్ కళావతి మాట్లాడుతూ ధాన్యాలు, చిరుధాన్యాలు గురించి వాటియొక్క ఉపయోగం గురించి చిన్నారుల తల్లులకు వివరించారు. ఏ సీజన్‌లో ఏం తినాలని తల్లులకు సూచించారు. ఆకుకూరగాయలు కోసిన తర్వాత కడగకుండా ముందే కడిగి కోయాలని, నూనె పదార్థాలతో వేపుడు లాంటివి చేయకుండా తక్కువగా ఉడికించి తినాలన్నారు. ఈ సీజన్‌లో దొరికే జామ, నిమ్మ, సీతాఫలంలాంటి పండ్లు అపోహలతో తినకుండా ఉండకూడదన్నారు. అంగన్వాడీ సెంటర్లలోని బాలమృతం, ప్లేస్, గ్రుడ్లు లాంటివి తప్పకుండా పిల్లలకు తినిపించాలని వారిలో పోషణ లోపం రాకుండా ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబందాహారం మొదలు పెట్టాలని తెలిపారు. ముగ్గురు పిల్లలకు అన్నప్రాసన, ఇద్దరి పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎ. సుమలత, కే. పద్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## మహిళపై హత్యాయత్నం స్థానికులు పట్టుకొని దేహశుద్ధి

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 07, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో మంగళవారం వేకువాజామున గీత అనే మహిళపై హత్యాయత్నం జరుగగా వారి భారీ నుండి తప్పించుకొని గీత కేకలు వేయ్యగా స్థానికులు ఆ ఇద్దరిని పట్టుకోవడానికి ప్రయత్నించగా ఒక వ్యక్తి దొరుకడంతో స్థానికులు పట్టుకొని దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు. గీత ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో సిరిసిల్లకు చెందిన దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని బాధితురాలు తెలిపింది. ఇంట్లోకి ప్రవేశించి ఆమెతో ఒకరు మాట్లాడుతుండగా మరొకరు గొంతు నులిమి పట్టుకొని హత్యయత్నం చేశారని రోదిస్తూ తెలిపింది. పోలీసులు పట్టుపడ్డా వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నారు.

